


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
మంగళవారం 11 జూన్ 2024 పేజీలు 8

## ప్రభుత్వ పాఠశాలలలో...

# విద్యార్థుల సంఖ్య పెంచడానికి బడిబాట

**బడిబాటలో హాస్టల్ గడ్డ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల, ఇస్మాయిల్ ఖాన్ పేట ఉన్నత పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యా అధికారులను ఆదేశించారు . ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని , బడిబాట కార్యక్రమం విజయవంతం కోసం ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ,చిత్తశుద్ధితో పనిచేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.సోమవారం సంగారెడ్డి మండలంలోని హాస్టల్ గడ్డ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ ప్రాథమిక పాఠశాలను, చింతలపల్లి ప్రాథమిక పాఠశాలను, ఇస్మాయిల్ ఖాన్ పెట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇస్మాయిల్ ఖాన్ పెట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు మెరుగైన విద్య అందించాలని ఉద్దేశంతో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాలు చేపట్టి ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పిల్లలకు అందించేది అన్నిటికంటే ముఖ్యమైనది చదువేనని అన్నారు.

వివరాలు 2లో




## ప్రజావాణికి వచ్చే అర్జీలు...

### ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులు 91

– కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన ధరఖాస్తులని త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణికి వచ్చిన వారు మళ్ళీ పదే పదే రాకూడదని అర్హతను బట్టి వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమస్య పూర్వపరాలను వివరించాలన్నారు.అప్పుడే ప్రజావాణి పై ప్రజలకు ఒక నమ్మకం ఏర్పడుతుందని చెప్పారు.

ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.భూ సమస్యలు- 30 పెన్షన్ -10 డబుల్ బెడ్ రూమ్ -3,ఉద్యోగం -2 ఇతర -46 మొత్తం 91దరఖాస్తులు వచ్చాయని వివరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల సమన్వయంతో...

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలి

గొర్రెల కొనుగోలు కోసం డబ్బులు ఇచ్చిన వారికి తిరిగి వాళ్ళ ఖాతాలో డబ్బులు జమ చేయాలి.
నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చిన రాత్రి పగలు అనకుండా అందుబాటులో ఉంటా.

**: ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**



వివరాలు 2లో

- నిబంధన ప్రకారం ఇసుక రవాణా చేయాలి
- ఇసుక వ్యాపారులు ఉపేక్షించవద్దు
- ఇసుక రవాణాలో అమాయకులను బలిచేయొద్దు
- మొక్కలు నాటాలి ,అడవులను సంరక్షించాలి
- శాంతి భద్రతలను పరిరక్షించాలి , ట్రాఫిక్ సమస్యలు రావద్దు
- ఎరువులు విత్తనాల కొరత లేదు
- ఎరువు విత్తనాల కొరత ఉంటే నన్ను డైరెక్టుగా సంప్రదించవచ్చు
- మహిళా సాధికారతే ముఖ్యం
- పట్టణాల్లో ఫాగింగ్ నిరంతరంగా జరగాలి
  చెరువుల సుందరికరణ జరిపి
- చెరువులను ఆహ్లాదంగా తయారు చేయాలి
- మెదక్ పట్టణంలో ఆదాయాన్ని పెంచాం
- మత్తుమందు, గంజాయి, మాదకద్రవ్యాలపై నిఘా పెంచాలి
- పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన మధ్యాహ్న భోజననీ అందించలి.



# ప్రభుత్వ పాఠశాలలలో...

## విద్యార్థుల సంఖ్య పెంచడానికి బడిబాట



మొదటిపేజీ తరువాయి...

తల్లులకే పిల్లల చదువుపై మక్కువ ఎక్కువ గా ఉంటుందని అన్నారు . ఇంతకు ముందు ఇదే పాఠశాలల్లో చదివిన పిల్లల తల్లిదండ్రులను కలిసి , టీచర్స్ , కమిటీ సభ్యులు కలిసి ఇంటింటికి తిరిగి బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేవిధంగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు .ప్రభుత్వపాఠశాలలు ప్రయివేటుకు ధీటుగా మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని , ఈ పనులన్నీ అమ్మఆదర్శపాఠశాలల కమిటీ సభ్యలకే బాధ్యత అప్పగించడం జరిగిందని అన్నారు . ప్రభుత్వపాఠశాల ల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులద్వారా నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని అన్నారు . ప్రయివేటు విద్యాసంస్థల కు పంపే పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వపాఠశాల ల్లో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపాలని ,పిల్లలు బడికి ఎక్కువ రోజులు సెలవు పెడితే చదువుపై శ్రద్ధ తగ్గుతుందని , పిల్లలకు అన్నిటికంటే ముఖ్యమైనది చదువేనని అన్నారు . మధ్యాహ్న పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందిస్తున్నారలేదా , ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారలేదా పరిశీలించే బాధ్యత అమ్మఆదర్శా పాఠశాల కమిటీ సభ్యుల దేనని అన్నారు . బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఒకటవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో 791 మంది విద్యార్థులు, రెండవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు 12వరకు ప్రభుత్వ పాఠశాలలో 585 మంది విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలల్లో 45 మంది విద్యార్థులు ప్రవేశం పొందినట్లు విద్యాధికారులు , కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు , డి ఆర్ డి ఓ పి డి జ్యోతి , టి ఎస్ ఈ డబ్ల్యు ఐ డి సి డిప్యూటీ ఈ ఈ రాంకుమార్ ,డి పి ఏం జయశ్రీనివాస్ , జెడ్పిటీసీ సునీత ,ఏం ఈ ఓ వెంకటనర్సింలు , ఏం పి డి ఓ యాదగిరి రెడ్డి ,అమ్మఆదర్శా పాఠశాల కమిటీచెర్మన్ మన్నె అనసూజ, ప్రధానోపాధ్యాయులు సత్తుకొండ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామ పరిధిలోని మొదలకుంట తండా కు చెందిన రాము నాయక్ గారికి కరెంట్ షాట్ తగిలిన విషయం తెలుసుకొని సోమవారం ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చి వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల ను కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట ఖేడ్ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీద్ మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షట్కర్ కోషన్స్ సభ్యులు నాయక్ పట్టణాధ్యక్షుడు నగేష్ సేట్ నాయకులు తండా ప్రజలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అధికారుల సమన్వయంతో...

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలి

### : ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్






మొదటిపేజీ తరువాయి...

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం అటవీ,పోలీసు,వ్యవసాయ,హార్టికల్ ర్, కో-ఆపరేటివ్,మెప్మ,ఎస్సీ ఎస్టీ అభివృద్ధి,మహిళ అభివృద్ధి,శిశు సంక్షేమ ,మత్స్యశాఖ ,మున్సిపల్ మైన్స్,సివిల్ సప్లై,ఎక్సైజ్ ,విద్య,విద్యుత్, పారిశ్రామిక, కాలుష్యం, లేబర్, పంచాయతీ, ఆర్ అండ్ బి, డి ఆర్ డి ఓ ,వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు తో కలసి ఎంఎల్ఏ డా:మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంఎల్ఏ డా మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ నూతన ప్రభుత్వంలో అధికారులు సమన్వయం తో పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అదచేసి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి , రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు అందించడం లో మొదటి స్థానం లో ఉంచాలన్నారు.

అన్ని శాఖల అధికారుల పని తీరును అడిగి తెలుసుకున్నారు.అటవీ శాఖ అధికారులతో మాట్లాడుతూ వానాకాలం మొక్కలు నాటడం లక్ష్యాన్ని నెరవేర్చారన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని, మెదక్ నియోజకవర్గాన్ని పూల ,పండ్ల. ఔషధ మొక్కలతో ఆహ్లాదంగా తయారు చేయాలన్నారు.

పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడుతూ శాంతిభద్రను పరిరక్షించాలని, ట్రాఫిక్ సమస్య రాకుండా చూడాలని అక్రమ ఇసుక తరలింపు పై కఠినంగా వ్యవహరించాలన్నారు.ఇసుక వ్యాపారం చేసే వారి మీద చర్యలు తీసుకోవాలి కానీ పేదవారు సాధారణ వ్యక్తులు గృహ నిర్మాణం కోసం ఇసుక తరలించే వారి మీద కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలించే వారి పైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండాలని, ఎరువులు విత్తనాల కొరత రానీయ వద్దని, విత్తనాల కొరత ఎరువుల కొరత ఉంటే అధికారులు నన్ను డైరెక్టుగా మాట్లాడవచ్చు అన్నారు. నియోజకవర్గ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

హార్టికల్చర్ శాఖపై మాట్లాడుతూ హార్టికల్చర్ శాఖను అభివృద్ధి పరచాలని జిల్లా రైతులకు హార్టికల్చర్ లో ఉన్నటువంటి మెలకువలు తెలపాలని, వ్యవసాయంలో ఆధునికత జోడించి అదనపు ఆదాయాలు ఏ విధంగా సంపాదించాలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

సహకార సంఘాలపై మాట్లాడుతూ సహకార సంఘాలు బలోపేతం కావాలని సహకార సంఘాలు ప్రజలకు ప్రభుత్వానికి వారధి లాగా రైతుల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు.మెప్మా శాఖ పై మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం సమున్నత స్థానం కల్పిస్తుందని, మహిళా సాధికారత తమ ప్రభుత్వ ధ్యేయమని, మహిళా సంఘాలకు రుణాలు అందించడంలో శాఖ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ అభివృద్ధి శాఖ పై మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉపాధి అవకాశాలు లభించాలని , ఎస్సీ ఎస్టీల అభివృద్ధి తమ ఎజెండా అని, ఎస్సీ ఎస్టీలకు సమున్నత స్థానం కల్పించబడుతుందని తెలిపారు. మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ పై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన భోజనంతో పాటు పౌష్టికాహారం అందించాలని పిల్లల మానసిక స్థితిని మెరుగుపరచడం కోసం అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.మత్స్య శాఖ పై మాట్లాడుతూ మత్స్య శాఖ బలోపేతం చేయాలని, దీనిపై ఆధారపడినటువంటి కుటుంబాలకు అనేక రకాల కార్యక్రమాలు అందించాలన్నారు. మున్సిపల్ శాఖ అధికారులతో మాట్లాడుతూ పట్టణంలో త్రాగునీరు సమస్య రావద్దని అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎలాంటి సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఫాగును ఎక్కువసార్లు కొట్టాలని పట్టణంలో దోమల బెడద రాకుండా నిర్మూలన చర్యలు చేపట్టాలని మున్సిపల్ పరిధిలో ఉన్న చెరువుల సుందరీకరణ చేయాలని, సుందరీకరణ చేసిన చెరువుల్లో ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని, కోతులు, కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షించాలని కోతులకు, కుక్కలకు హాని జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

మైనింగ్ శాఖ అధికారులతో మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేయాలని ఇసుక వ్యాపారులని ఉపేక్షించొద్దని పేద మధ్య తరగతి కుటుంబాలు సొంత గృహ నిర్మాణాల కోసం ఇసుక రవాణాను చేస్తే సరైన దరఖాస్తు చూపిస్తే కేసులు చేయొద్దన్నారు. సివిల్ సప్లై అధికారులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పూర్తి చేశామని ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు.ఎక్సైజ్ అధికారులతో మాట్లాడుతూ గంజాయి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలపై గట్టి నిఘపెంచాలని , వాటిని సప్లై చేసే వారిని కఠినంగా శిక్షించాలి అన్నారు.విద్యాశాఖ పై మాట్లాడుతూ నియోజకవర్గం లోని పాఠశాలలో ఏకరూప దుస్తులు పుస్తకాలు నాయనమైన భోజనం అందించి ఈ సంవత్సరం మంచి ఫలితాల పై దృష్టి సారించాలన్నారు. కాలుష్య నియంత్రణ అధికారులతో మాట్లాడుతూ కాలుష్య నిర్మూలించాలని ప్రజలు కాలుష్యం బారిన పడకుండా చూడాలన్నారు.లేబర్ శాఖ అధికారులతో మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించాలని ఎక్కడ చిన్న పిల్లలు పనిచేసిన ఉపేక్షించొద్దని బడిడు పిల్లలందరూ పాఠశాలలో ఉండాలని తెలిపారు. జిల్లా పంచాయతీ శాఖ అధికారులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఏ సమస్య రాకుండా చూడాలని త్రాగునీరు ,పరిశుభ్రం దోమల నివారణ , చేయాలని పల్లెలను ఆదర్శవంతంగా తయారు చేయాలన్నారు.

ఇతర శాఖ అధికారులతో మాట్లాడుతూ గొర్రెలు కొనుగోలు కోసం డబ్బులు ఇచ్చిన వారికి తిరిగి వాపస్ చేయాలన్నారు.మిషన్ భగీరథ నీరు గడపగడపకు అందించాలన్నారు.అధికారులు, ప్రజలు నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న రాత్రి పగలు లేకుండా అందుబాటులో ఉంటానని కలిసి పనిచేసి ఆదర్శ నియోజకవర్గంగా మెదక్ ను తయారు చేయాలని అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేస్తూ జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం కోసం అధికారులు పనిచేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య ,డిఆర్డిఏ శ్రీనివాసరావు, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ,జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీట్ యుజి ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలి

**- ఇంటర్మీడియట్ మార్కుల ఆధారితంగా విద్యార్థులకు వైద్య కళాశాలల్లో సీట్లను కేటాయించాలి - నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం, సస్పెండ్ చేయాలని డిమాండ్ - ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆందోళన**

13




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యుజి ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని, ఇంటర్మీడియట్ మార్కుల ఆధారితంగా వైద్య కళాశాలల్లో సీట్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏ ఐ వై ఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్య నారాయణరెడ్డి భవన్ నుంచి వై జంక్షన్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ,నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, నీట్ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

ప్రస్తుతం ఎన్డీఏలో ప్రభుత్వం లో కీలకంగా ఉన్న చంద్రబాబు నాయుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో 1.40లక్షల మంది నీట్ పరీక్షను రాసి, ఉతీర్ణత పొందిన విద్యార్థుల పక్షాన నిలబడి, కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని వారు డిమాండ్ చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్లక్ష్యంతో విద్యా భవిష్యత్ ను కోల్పోయే విద్యార్థులకు బాసటగా నిలబడి కేంద్ర ప్రభుత్వం నుండి వైదొలగాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ... నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ నెల 4వ తేదీన నీట్ 2024 ఫలితాలను ప్రకటించిందని, అయితే ఈ ఫలితాలలో 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు పొందారని, ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎలా అగ్రస్థానంలో నిలిచారనే దానిపై వివాదం నెలకొందని వారు అన్నారు. హర్యానా లోని పరీక్షా కేంద్రంలో ఒకే గదిలో పరీక్ష రాసిన విద్యార్థుల్లో పక్కపక్కనే కూర్చున్న వారిలో 8 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం ఈ పరీక్షలో ప్రశ్నాపత్నం లీక్ అయ్యిందా..? లేక మాస్ కాపీయింగ్ జరిగిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కొంతమంది విద్యార్థులకు గ్రేస్ ఇచ్చామని చెబుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఏ ప్రాతిపదికన గ్రేస్ మార్కులు ఇచ్చారో చెప్పకపోవడం పట్ల విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. 720 మార్కులకు గానూ నీట్ యుజి పరీక్షను పెన్, పేపర్ విధానంలో నిర్వహించారని, ఈ పరీక్షలో నెగెటివ్ మార్కులు ఉన్నాయన్నారు. ప్రతి ప్రశ్నకు సరైన సమాధానానికి నాలుగు మార్కులు, తప్పు సమాధానానికి ఒక నెగెటివ్ మార్కు ఉంటుందని, అటువంటి పరిస్థితిలో.. ఎవరైనా అన్ని ప్రశ్నలకు సరైన సమాధానం రాస్తే వారికి 720 మార్కులు వస్తాయన్నారు. ఎవరైనా ఒక ప్రశ్నను వదిలివేస్తే, 4 మార్కులు తగ్గి 716 మార్కులు వస్తాయి. ఎవరైనా ఒక ప్రశ్నకు తప్పుగా సమాధానం ఇస్తే అతనికి 4 మార్కులతో పాటు తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గి అంటే మొత్తం 5 మార్కులు తగ్గి 715 మార్కులు వస్తాయి. కానీ ఈసారీ నీట్ యుజి పరీక్షలు కొంతమంది విద్యార్థులకు 718, 719 మార్కులు రావడం పట్ల అనేక సందేహాలు తమకు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ వివాదంపై తాజాగా ఎన్టీఏ వివరణ ఇచ్చిందని, కొన్ని కేంద్రాల్లో పరీక్ష నిర్వహణలో జాప్యం జరిగిందని వారికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయడం కోసం గ్రేస్ మార్కులు ఇవ్వడం అభ్యర్థులు హైకోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారని, వారికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయడం కోసం గ్రేస్ మార్కులు ఇవ్వడం జరిగిందని డైరెక్టర్ చెప్పడం సిగ్గు చేటు అన్నారు. ఇలా గ్రేస్ మార్కులు పొందిన వారిలో మైనస్ 20 నుంచి 720 వరకు మార్కులు వచ్చిన విద్యార్థులూ ఉన్నారన్నారు.నీట్ పరీక్షలో కొన్ని సెంటర్లలో విద్యార్థులు సమయం కోల్పోవడం వల్ల వారు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే గ్రేస్ మార్కులు ఇచ్చామని ఎన్టిఏ వివరించిందని, అయితే ఏ ప్రాతిపదికన ఎంత గ్రేస్ మార్క్ ఇచ్చారో మాత్రం ఎన్టిఏ స్పష్టత ఇవ్వలేదన్నారు. కేవలం కోర్టుకు వెళ్లిన విద్యార్థులకు మాత్రమే గ్రేస్ మార్కులు ఇచ్చారని, మిగతా విద్యార్థులకు గ్రేస్ మార్కులు కేటాయించకపోవడం పట్ల విద్యార్థులు దేశ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. నీట్ యుజి పరీక్ష రాసిన విద్యార్థుల సందేహాలు ఎన్టిఏ నివృత్తి చేయాలని, అప్పుడే పరీక్ష పారదర్శకంగా జరిగినట్లుగా అందరూ భావిస్తారని వారు డిమాండ్ చేశారు.ఈ సారి నీట్ పరీక్షలో పేపర్ లీక్ అయ్యిందని, భారీ స్కామ్ జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు నీట్ యుజి పరీక్షలో అవకతవకలకు పాల్పడినట్లు సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, నిపుణులు డిమాండ్ చేస్తున్నారన్నారు.ఫలితాలను కూడా పది రోజులు ముందుకు జరిపి జూన్ 4కే విడుదల చేశారు. ఎలక్షన్ రిజల్ట్ వచ్చిన రోజే ఈ ఫలితాలను విడుదల చేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందో తెలియడం లేదన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా మెడికల్ కాలేజీలకు పర్మిషన్లు ఇస్తుంది. దీని వలన తక్కువ ర్యాంక్ వచ్చినోళ్లకూ మెడిసిన్ సీట్లు వస్తున్నాయని వారు ఆరోపించారు. దీంతో క్వాలిటీ వైద్యం అందే చాన్స్ తక్కువగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనీల్, షబీనా, పూజా, కిరణ్మయి,నేహా, ప్రమోద్, కిరణ్, తన్మయి, మురహరి తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేసిన అభిమానులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గ 64వ జన్మదిన వేడుకలు కేపిహెచ్బి బాలయ్య ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ధర్మారెడ్డి కాలని ఫేజ్-1 లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అట్లూరి దీపక్, చలసాని హేమంత్, గోపికృష్ణ గూడూరి, గోగినేని గోపినాథ్, తుమ్మల మహేష్, సాయి కిరణ్ నెక్కంటి, ఆచంట రామారావు, మేడసాని చరణ్ కౌషిక్, యడ్లపల్లి సుమన్, వజ్జా భరత్, బోయపాటి హరికృష్ణ, కడియాల నవీన్, చైతన్య వల్లేటి, ప్రేమ్ హర్ష, వేణు చౌదరి, కోడే(సిన్నా), మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ ప్రీమియర్ అసోసియేట్స్ నెట్వర్క్ ఆవిష్కరణ...




సోమాజిగూడ/మేజర్ న్యూస్:రియల్ ఎస్టేట్ ప్రీమియర్ అసోసియేట్స్ నెట్వర్క్ అధికారికంగా ఆవిష్కరించబడినందున రియల్ ఎస్టేట్ రంగం ఒక సంచలనాత్మక సంఘటనకు సాక్ష్యమిచ్చిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ మేరకు బంజారాహిల్స్ లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ల్యాండ్మార్క్ ఈవెంట్ రియల్ ఎస్టేట్ పరిశ్రమ నుండి విభిన్నమైన వాటాదారుల సమూహాన్ని ఒకచోట చేర్చి, సహకారం, ఆవిష్కరణ మరియు వృద్ధిని ప్రోత్సహిస్తుందన్నీ అన్నారు. ఏం.బి.ఎన్ రి ప్రైమ్ ప్రైవేట్ లిమిటెడ్ అనేది ద్వారా జీవం పోసుకున్న టి.ఎస్.వి ప్రసాద్ (ఛైర్మన్) మరియు సి . ఏ రాజేష్ డొంకేశ్వర్ (వైస్ చైర్మన్)ల ఆలోచన. నెట్వర్క్ రియల్ ఎస్టేట్ రంగంలో నిమగ్నమైన నిపుణులు మరియు సంస్థలను కనెక్ట్ చేయడానికి, సహకరించడానికి మరియు అనేక అవకాశాలను ఉపయోగించుకోవడానికి బలమైన ప్లాట్ఫారమ్ను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. సి ఎ .రాజేష్ డొంకేశ్వర్ హెూలిస్టిక్ కార్పొరేట్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్, ఇది ప్రముఖ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకింగ్ మరియు వర్చువల్ సి.ఎఫ్.వో సర్వీస్ ప్రొవైడర్ సంస్థ అని అన్నారు. రియల్ ఎస్టేట్ ప్రీమియర్ అసోసియేట్స్ నెట్వర్క్ ఆవిష్కరించబడినందున రియల్ ఎస్టేట్ రంగం గణనీయమైన పురోగతికి సిద్ధంగా ఉంది. ఈ ఈవెంట్ వాసవి గ్రూప్ ద్వారా స్పాన్సర్ చేయబడింది మరియు ఎస్.ఎస్.ఎల్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ మరియు సంపంగి ఇన్ఫ్రా ప్లాటినం స్పాన్సర్లచే అందించబడింది, ఇది పరిశ్రమను ఏకీకృతం చేయడానికి మరియు ఉన్నతీకరించడానికి రూపొందించబడిన పరివర్తన వేదిక యొక్క ప్రారంభాన్ని సూచిస్తుందని అన్నారు.

# విగ్రహ ప్రతిష్ట వేడుకలు పాల్గొన్న కార్పొరేటర్ల మండ సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :భువనగిరి యాదాద్రి జిల్లా పిల్లాయపల్లి గ్రామంలో ఎరుకల నాంచారమ్మ విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ0 సందర్భంగా ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుతాడి రాములు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎరుకల రాములు జన్మదినం సందర్భంగా సతీష్ గౌడ్ ఆయనకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, సీనియర్ నాయకులు కన్నయ్య, రాజకుమార్, మహేందర్ , సతీష్ పాల్గొన్నారు.

## ఇండియన్ ఆయిల్తో సన్ మొబిలిటీ చారిత్రాత్మక డీల్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: సన్ మొబిలిటీ ఎలెక్ట్రిక్ వాహనాలకు(ఈవి), శక్తిని అందించే మౌలిక సదుపాయాలను అందించడానికి ఇది ఒక ముఖ్యమైన సరఫరా దారి. ఇండియన్ ఆయిల్ తో దీని ప్రణాళికాబద్ధమైన జాయింట్ వెంచర్ ని ప్రకటించింది. 2030 నాటికి అతిపెద్ద బ్యాటరీ స్వాపింగ్ మౌలిక సదుపాయాల నెట్వర్క్లలో ఒకదానిని స్థాపించడానికి, అమలు చేయడానికి విభిన్నమైన, సమీకృత శక్తి మేజర్ ని అందించనుంది.

ఈ జాయింట్ వెంచర్ వచ్చే 3 సంవత్సరాలలో 40 పూగా నగరాల్లో 10,000 కన్నా ఎక్కువ బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్ లకు పెంచబడుతుంది. ఎలాంటి అంతరాయం లేని ఎలెక్ట్రిక్ మొబిలిటీ ని 2 డబ్ల్యూ, 3 డబ్ల్యూ మరియు చిన్న 4 డబ్ల్యూ వాహనాలకు అందిస్తుంది. దీనికి సౌకర్యవంతమైన "బ్యాటరీ యాజ్ ఎ సర్వీస్"( బి ఏ ఏ ఎస్) మొబిలిటీ పరిష్కారాన్ని అందిస్తుంది.

సన్ మొబిలిటీ ప్రస్తుతం భారత దేశంలో 20 నగరాల్లో 25,000 ఎలెక్ట్రిక్ వాహనాలకు మద్దతును ఇస్తుంది మరియు 630 స్టేషన్ల ను మరియు 50,000ం స్మార్ట్ బ్యాటరీలను ఉపయోగిస్తుంది మరియు అది ఒక నెలకి మిలియన్ల స్వప లను చేస్తుంది మరియు 2 మరియు 3 వీలర్ వినియోగదారులకి సహాయాన్ని అందిస్తుంది.

"ఏడు సంవత్సరాల క్రితం, ఎలెక్ట్రిక్ వాహనాలను తక్కువ ధరలకు అందించడానికి సన్ మొబిలిటీ స్థాపించబడినది. ఇది ఎలక్ట్రిక్ వాహనాలను చార్జ్ చేసే సమయాన్ని మరియు ఒత్తిడిని తగ్గిస్తుంది. అందువలలా మేము బ్యాటరీ మార్పిడి కోసం ప్రపంచంలోని ప్రముఖ ఓపెన్ ఆర్కిటెక్చర్ ప్లాట్ఫారమ్ను సృష్టించాము. ఇది బహుళ ఓ ఈ ఏం లలో వివిధ ఎలక్ట్రిక్ వాహనాల రకాల కారకాలకు సజావుగా మద్దతు ఇస్తుంది మరియు ప్రపంచంలోని ప్రముఖ ఇంధన సంస్థల భాగస్వామ్యంతో ప్రపంచవ్యాప్తంగా అమలు చేస్తున్నాము. ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మేము కలిసి భారతదేశంలో మొబిలిటీ ని మార్చడలో మరియు ప్రపంచం అనుసరించడానికి ఒక బెంచ్మార్క్ని సృష్టించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రకటించడం నాకు చాలా గర్వంగా ఉంది." అని సన్ మొబిలిటీ యొక్క సహ స్థాపకుడు మరియు చైర్మ్యాన్ చేతన్ మైని అన్నారు.



కేంద్రమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన కిషన్ రెడ్డి ని ఢిల్లీలో కలిసి శుభాకాంక్షులు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు డా. గౌతమ్ రావు, జుబ్లీహిల్స్ బీజేపీ నాయకులు లంకల దీపక్ రెడ్డి, అట్లూరి రామకృష్ణ, ప్రేమ్ కుమార్, కే.గంగరాజు, తాత రవి తదితరులు. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

# అభివృద్ధిలో కార్పోరేట్ సంస్థల భాగస్వామ్యం పెరగాలి

- ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే నాణ్యమైన విద్య
- పురాతన పాఠశాల భవనాల స్థానంలో నూతన భవనాలు

**ముత్తంగిలో రెండు కోట్ల రూపాయల గ్లాండ్ ఫార్మా సిఎస్ఆర్ నిధులతో ప్రాథమిక పాఠశాల భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో పురాతన పాఠశాలల భవనాల స్థానంలో నూతన భవనాల నిర్మాణాలకు కృషి చేస్తున్నామని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి పనుల్లో కార్పోరేట్ సంస్థల భాగస్వామ్యం పెరగాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి గ్లాండ్ ఫార్మ పరిశ్రమ అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామ పరిధిలోని డివిన్ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణ పనులకు సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో.. గ్రాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో రెండు కోట్ల రూపాయల అంచనాలయంతో నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం.. విద్యారంగం అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతోపాటు.. 1100కు పైగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించడం జరిగిందని తెలిపారు. పటాన్చెరులో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యా సంస్థను ఏర్పాటు చేసి ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దామని తెలిపారు. తల్లిదండ్రులు నాణ్యమైన విద్య కోసం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సిఎస్ఆర్ హెడ్ రఘురామన్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో 100% అక్షరాస్యత లక్ష్యంగా పని చేయాలి

## – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్వరలో ప్రారంభం కానున్న న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంపై సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 100 శాతం అక్షరాస్యతలో నిలపడంలో అధికారులు భాగస్వామ్యని కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి 15 సంవత్సరాల వయసు నిండిన వారి నుండి ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం రావాలన్నారు. మెదక్ జిల్లాలో గతంలో ఉన్న అక్షరాస కంటే మెరుగైన అక్షరాస్యత నమోదు చేసి రాష్ట్రంలో అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలపాలన్నారు. దీనికోసం గ్రామస్థాయిలో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేయాలని, గ్రామ మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తికి చదవడం, రాయడం రావాలన్నారు.

### పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి

ఈ నెల 12 తారీఖున పాఠశాలలు పున: ప్రారంభంనాటికి పాఠశాల పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాలలో అన్ని పనులు పూర్తి చేయాలని, పాఠశాలలో ఉన్న స్టాక్ ను చెక్ చేసుకోవాలని పాడైపోయినటువంటి స్టాక్ లు ఏమైనా ఉంటే తీసేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్యక్రమానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఏక రూప దుస్తులు కుట్టడం పూర్తిచేయాలని ,12వ తారీకు రోజున పాఠశాల విద్యార్థులకు అందించాలన్నారు. పాఠశాల విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ త్వరగా అందించాలన్నారు .

పాఠశాలలో త్రాగునీరు విద్యుత్ సమస్య లేకుండా చూడాలని , అంగన్వాడీలలో కొత్త విద్యార్థులను నమోదు చేసుకోవాలన్నారు. అంగన్వాడి పాఠశాల పూర్తయిన విద్యార్థుల్ని ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలన్నారు.

జిల్లాలో రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేదని, అన్ని రకాల ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా విద్యాధికారి రాదా కిషన్ , జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పుల్కల్ మేజర్ న్యూస్; 1998 – 99 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మండల కేంద్రమైన పుల్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, ఉపాధ్యాయులు కృష్ణ గౌడ్, మాణిక్ రావు, నర్సింలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బడిబాట విజయవంతానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పల్లె నిద్ర

- నర్సాపూర్ నియోజకవర్గంలోని నర్సాపూర్ మండలం లో ఉన్న జక్కపల్లి గ్రామంలో పల్లె నిద్ర చేయనున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- చదువుకోవడం వల్ల మానసిక పరిపక్వత సాధించవచ్చు .
- చదువు చాలా ఉన్నతమైనది
- చదువుతో ప్రపంచాన్ని జయించవచ్చు
- మెదక్ జిల్లా బడిబాట విజయవంతానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా అధికార యంత్రాంగం వినూత్న కార్యక్రమం జిల్లాలో ఉన్న ప్రత్యేక అధికారులకు పిలుపు
- మహిళా ఉద్యోగులకు వెసులుబాటు
- బడిడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి
- ప్రతి ఒక్క అధికారి 100 ఇండ్ల సర్వే చేయాలి
- పల్లెనిద్ర కార్యక్రమానికి రెడీ అంటున్న జిల్లా యంత్రాంగం




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ జిల్లా కలెక్టర్ బడిబాట కార్యక్రమం విజయవంతానికి ఈరోజు రాత్రి నర్సాపూర్ నియోజకవర్గంలోని నర్సాపూర్ మండలంలో ఉన్న జక్కపల్లి గ్రామంలో పల్లెనిద్ర చేనున్నారు. జిల్లాలో ఉన్న గ్రామ ,మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు కూడా ఈ కార్యక్రమానికి విజయవంతం చేయడానికి ఆయా గ్రామ, మండల జిల్లా స్థాయిల్లో పల్లెనిద్ర చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో విద్య కోసం చైతన్యం చేసి , బడిడు పిల్లలందరి బడిలో చేర్పించాలని, ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ప్రత్యేక అధికారులు గ్రామంలో ఉన్న గడపగడపకు తిరిగి విద్యా గొప్పతనాన్ని బోధిస్తూనే విద్యార్థులను పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఆయా గ్రామ, మండల ,అధికారులు కచ్చితంగా 100 ఇండ్లను సర్వే చేసి బడిడు పిల్లలను బడికి పంపించేలా విద్యార్థుల తల్లిదండ్రులు ఒప్పించాలన్నారు. పల్లె నిద్రలో భాగంగా అధికారులు సోమవారం రోజు రాత్రి పల్లెకు చేరుకొని నిద్ర చేసి, మంగళవారం పొద్దున గ్రామంలో ఉన్న గడపగడపకు తిరుగుతూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు చదువు పై అవగాహన కల్పిస్తారన్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సోనూసూద్ చారిటీ ద్వారా బాధితుడికి ఆర్థిక సహాయం



జిన్నారం మేజర్ న్యూస్:శరీరంలో కాల్షియం తక్కువై కాళ్లు కోల్పోయిన వ్యక్తికి సోనూసూద్ చారిటీ సభ్యులు అండగా నిలిచి ఆదుకున్నారు. సూర్యాపేట జిల్లా సింగిరెడ్డిపాలెంలో నివసించే ఆకుల రాజు శరీరంలో కాల్షియం తక్కువగా ఉండడంతో కాళ్లు పడిపోయి మంచానికే పరిమితమయ్యాడు. సోమవారం సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న సోనూసూద్ చారిటీ సభ్యులు, యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి బాధితుడిని స్వయంగా పరామర్శించి తక్షణ సహాయం కింద ఐదు వేల(5,000/) రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్ట సమయంలో తనకు అండగా నిలిచిన బాలీవుడ్ యాక్టర్ సోనూసూద్ వారి చారిటీ సభ్యులకు బాధితుడు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు

- ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మొదటి ప్రజావాణి.
- ప్రజావాణి కి **48** ఫిర్యాదులు.
- అమ్మ ఆదర్శ పాఠశాలల మరమత్తు పనులు వేగవంతం చేయాలి.
- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేవెంటనే చేపట్టాలి.
- పెండింగ్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్ క్రాంతివల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రో జు సంగారెడ్డి కలెక్టరేట్లో నిర్వహించిన మొదటి ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణికి 48 ఫిర్యాదులు వచ్చాయి. కలెక్టర్ క్రాంతివల్లూరు , అదనపు కలెక్టర్ చంద్రశేఖర , డిఆర్ఓ పద్మజారాణి లు ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ శాఖ కి సంబంధించిన అర్జీలు 18, డి ఆర్ డి ఓ కు సంబంధించిన అర్జీలు 04, పంచాయతీరాజ్ శాఖ కు సంబంధించిన అర్జీలు 05,ఇతర శాఖలకు సంబంధించినవి అర్జీలు 21 అందాయన్నారు . ప్రజావాణిలో మొత్తంగా 48 ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతివల్లూరు తెలిపారు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కోడ్ అమలులో ఉండడంతో తాత్కాలికంగా వాయిదా వేసిన ప్రజావాణిని సోమవారం నుంచి మళ్ళీ పునరుద్ధరింపజేశారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా, జిల్లాలో ప్రారంభం కాని అభివృద్ధి పనులు, ఎన్.ఆర్.జి.ఎస్ పనులు, పెండింగ్లో ఉన్న పనులను మొదలుపెట్టాలని ఆదేశించారు. ప్రారంభోత్సవాలు ఫౌండేషన్ స్టోన్లు సిద్ధం చేయాలని ఆదేశించారు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మండల ప్రత్యేక అధికారులు విధిగా తనిఖీలు చేయాలన్నారు. ఆదర్శ పాఠశాల పనులు ఫోటోలు తీసి పంపించాలని ప్రత్యేక అధికారులను ఆదేశించారు





తనిఖీలు నిర్వహించేటప్పుడు జరిగిన పనులు మిగిలి ఉన్న పనులు బడ్జెట్ వివరాలు సమర్పించాలన్నారు ఇంకా పనులు మిగిలి ఉంటే అమ్మ ఆదర్శ పాఠశాలలో టాయిలెట్స్, కాంపౌండ్ వాల్సు,కరెంటు వంటి అత్యవసరమైన పనులు గుర్తించి పూర్తి చేయాలన్నారు.

ఈనెల 12న బడులు పునః ప్రారంభం అవుతున్నాయని ప్రారంభం నుండి విద్యార్థులు కొత్త యూనిఫామ్ లు కొత్త పుస్తకాలతో విధిగా బడులకు హాజరు కావాలని అన్నారు ప్రతి గ్రామంలో స్కూలు ప్రారంభోత్సవం నాడు ప్రజాప్రతినిధులు,అమ్మ ఆదర్శ పాఠశాల సభ్యులు, ఉపాధ్యాయులు , పాఠశాలలో కొత్తగా చేరే విద్యార్థులకు వినూత్న స్వాగత కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించినట్లు ఉత్తర్వులు జారీ చేసిందని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ కార్యాలయాలలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించినట్లు తెలిపారు. ప్రతి కార్యాలయంలో ప్లాస్టిక్ నిషేధ ఆజ్ఞలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్ఓడీలను ఆదేశించారు. అధికారిక కార్యక్రమాలు, సమావేశాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధ ఆజ్ఞలను అమలు చేయాలన్నారు. మండలాలు గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధి కొరకు అధికారులతో సమావేశం

## నిర్వహించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ డివిజన్ వార్డ్ కార్యాలయం వార్డ్ సిబ్బంది తో ప్రత్యేక సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఈ సమావేశం లో కార్పొరేటర్ కాలనీ లో అభివృధి గురుంచి మాట్లాడుతూ ఎల్.ఐ.జి కాలనీలలో మంజూరైన రోడ్లు త్వరగా ప్రారంభించాలని ఏ.ఈ గారిని ఆదేశించారు.అలాగే ఎల్.ఐ.జి కాలనీ సొసైటీ డైరెక్టర్ల తో సమీక్ష నిర్వహించారు.వారి తో మిగిలిన అండర్ గ్రౌండ్ డ్రేనేజ్ మరియు సి.సి రోడ్ల ప్రాధాన్యత బట్టి ప్రతిపాదనలు పెట్టి వేయడం జరుగుతుంది అని అన్నారు.డివిజన్ లో ఇప్పటికే బిగించిన స్తంభాలకు లైట్లు బిగించాలని కోరారు. కాలనీలలో పారిశుధ్యం పై ఎప్పటికప్పుడు రోడ్లు శుభ్రం చేయాలని శానిటేషన్ సిబ్బంది నీ అదేశించారు.వర్షాకాలం ఉన్నందున మాన్సూన్ మరియు ఎంతమోలజీ సిబ్బంది అప్రమత్తంగా ఉంది ఎప్పటికప్పుడు వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించాలని కోరారు.తమ దృష్టి కి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వార్డ్ ఆఫీసర్ రమేష్,ఇంజనీరింగ్ ఏ.ఈ చంద్రశేఖర్, శానిటరీ సిబ్బంది అనిల్,ఇజాజ్ మరియు ఎల్.ఐ.జి కాలనీ ప్రెసిడెంట్ యాదగిరి రెడ్డి,డైరెక్టర్లు లక్ష్మణ్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# చెరువులో కుంటలను పరిశీలించిన పిసిబి అధికారులు

## వ్యర్ధ జలాల శాంపిల్స్ సేకరణ

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని చెరువులు కుంటలలో అక్రమంగా వదులుతున్న కాలుష్య జలాలపై స్థానికులు పిసిబి అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో సోమవారం పిసిబి అధికారి కుమార్ పాటక్ ఆదేశాల మేరకు పర్యావరణ శాస్త్రవేత్త రవీందర్ కాలుష్య నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా రైస్లకుంట, మాధవానికుంట, దామరచెరువు, ఆసానికుంట తదితర చెరువులో గుంటలను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా పలు పరిశ్రమలు విచ్చలవిడిగా రసాయన వ్యర్థ జనాలను కుంటలు చెరువులోకి వదులుతుండడంపై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై స్పందించినట్లు తెలిపారు. సేకరించిన శాంపిల్సు ల్యాబ్ లో టెస్ట్ చేసిన అనంతరం సంబంధిత పరిశ్రమలపై చర్యలు తీసుకుంటామని పర్యావరణ శాస్త్రవేత్త రవీందర్ పేర్కొన్నారు. పర్యావరణానికి విఘాతం కలిగించేలా పరిశ్రమలు చెరువులు కుంటల్లోకి వ్యర్థ రసాయనాలు విడుదల చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పిసిబి సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.



# కోర్టు ఏర్పాటుకు భవనాలను పరిశీలించిన

## అధికారులు న్యాయవాదులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు భవన ఏర్పాటుకు సంబంధించి పలు భవనాలను జిల్లా ఏవో శ్యామల ఆధ్వర్యంలో అధికారులు న్యాయవాదులు సోమవారం పరిశీలించారు.తాసిల్దార్ కార్యాలయ వెనుక భాగంలో గల శ్రీ శక్తి భవన్లో పరిశీలించిన అనంతరం ఏవో శ్యామల మాట్లాడుతూ... అన్ని విధాల కోర్టు ఏర్పాటుకు భవనం ఆమోదయోగ్యంగా ఉందన్నారు.సమీపంలోనే తాసిల్దార్ కార్యాలయం తో పాటు చుట్టుపక్కల ప్రహరీ గోడ ఉండడంతో రక్షణ కూడా ఉంటుందన్నారు. త్వరలోనే జిల్లా జార్జి కూడా భవనాన్ని పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటారని ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ... కోర్టు భవన ఏర్పాటుకు సంబంధించి అవసరమైన మౌలిక వసతులను సమకూరుస్తామని స్పష్టం చేశారు. మండలంలో కోర్టు ఏర్పాటు చిరకాల వాంఛ అని స్థానిక నాయకులు తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ బిక్షపతి బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి అడ్వకేట్లు అంజిరెడ్డి శ్రీనివాస్ మధు శ్రీ స్వరూప రాణి ప్రకాష్ నారాయణ స్థానిక నాయకులు రాజిరెడ్డి జనార్దన్ గౌడ్ నరేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యాకమీషన్ ఏర్పాటుచేస్తాం : సీఎం రేవంత్‌రెడ్డి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : విద్యారంగంలో ఉన్న సమస్యల పరిష్కారానికి, సూచలను స్వీకరించేందుకు విద్యాకమీషన్,రైతు సమస్యల పరిష్కారం కోసం రైతు కమీషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్రసీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.ప్రభుత్వపాఠశాలలు కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. 230ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో 10/10 పాయింట్స్ సాధించిన విద్యార్థులను,పాఠశాలలను, ప్రధానోపాధ్యాయులను సత్కరించే కార్యక్రమం ప్రతిభాపురస్కారాల ప్రదానోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.పేరెంట్స్ కూడా పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పాటుపడిన దాతలకు విద్యాదాత పురస్కారాలను ప్రదానం చేసారు.ప్రధాని మోడి, తాను పక్కరాష్ట్ర నూతన సీఎం చంద్రబాబు నాయుడు ఈ ముగ్గురూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 90శాతం ఐఏఎస్, ఐపీఎస్ ఇతర సివిల్ సర్వెంట్స్.ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఎదిగిన వారేనని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు రాణించడం ప్రభుత్వానికే గర్వకారణమని అన్నారు.రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించడం ప్రభుత్వగౌరవానికి గుర్తింపు అన్నారు. మట్టిలో మాణిక్యాలుగా విద్యార్థులు రాణించి ప్రతిభ చూపడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులకంటే గురువులే మాకు నాడు మార్గదర్శకత్వం గా నిలిచారన్నారు. తమ ప్రభుత్వం రాగానే విద్యాశాఖ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామన్నారు. పాఠశాల సమస్యల పరిష్కారానికి మెగాడీఎస్సీనోటిఫికేషణ్ ఇచ్చామన్నారు. 11వేల మంది టీచర్లు రిక్రూట్ చేసేందుకు నిర్ణయించామన్నారు. తండాలు, గూడెంలలో కూడా ప్రభుత్వ పాఠశాలలను చేరువ చేస్తామన్నారు. విద్య ఒక్కటే మనల్ని అభివృద్ధి పథంలో నడుపుతుందని బలంగా తాను విశ్వశిస్తాపనని సీఎం తెలిపారు.శిధిలా వస్థలో ఉన్న పాఠశాలలను పునర్నిర్మించడం బడిబాట ప్రొఫెసర్ జయశంకర్ సారు పేరుతో ఈనెల 9-20వరకు నిర్వహిస్తున్నామన్నారు. బాలలు పాఠశాలల్లో చేరకుంటే పాఠశాలలు బంద్ అవుతాయని పేరెంట్స్ కు తెల్పాలని అన్నారు. మధ్యాహ్న భోజనం, బాలలకు ఇచ్చే డ్రస్సులు ఇచ్చే ఏర్పాటు మహిళాసంఘాలకే ఇచ్చామన్నారు.పాఠశాలల నిర్వహణ సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్‌లు మహిళలకు బాధ్యత ఇచ్చామన్నారు.అమ్మ ఆదర్శపాఠశాల పేరున పాఠశాలల నిర్వహణ పాఠశాలలను నిర్వహించే బాధ్యత మహిళాసంఘాలకే ఇచ్చామన్నారు.ఏకోపాధ్యపాఠశాలలను మూసేది లేదని స్పష్టం చేసారు. రెసిడెన్షియల్ స్కూల్స్ వల్ల స్టుడెంట్స్,పేరెంట్స్ మధ్య బంధం దెబ్బతింటుందనే ఓ స్టడీరిపోర్ట్ లో తేలిందని సామాజిక సమస్యగా ఇది మారకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అమ్మ ఒడిలో నే విద్యార్థులు నేర్చుకునేది చాలా ఉంటుందన్నారు.కుటుంబసంబంధాలు, బాంధవ్యాలు దెబ్బతినకుండా చూస్తామన్నారు.రెసిడెన్షియల్ పాఠశాలలనుప్రోత్సహిస్తూనే, గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామన్నారు.పాఠశాలల ద్వారా తెలంగాణను పునర్నిర్మిస్తా మన్నారు.సెమీ రెసిడెన్షియల్ ద్వారా ఈవినింగ్ స్నాక్స్ ఏర్పాటు సూచనను పరిశీలిస్తామన్నారు.విద్యమీద పెట్టే ఖర్చు పెట్టుబడి అని సంపూ ర్ణంగా నమ్ముతున్నాని సీఎం అన్నారుపాఠశాల సిలబస్ విషయంలో మార్పు రావాలని అన్నారు. విద్యాకమిషన్ ద్వారా విద్యాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. విద్య,వ్యవస్యాయం ఏర్పాటుచేస్తూ నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలను పరిస్కారిస్తామన్నారు. నకిలీ విత్తనాలు, ఇతర సమస్యల ద్వారా రైతులకు నష్టం కలిగితే వెంటనే పరిష్కరిస్తామన్నారు. నిరంతరం ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణకోసం విద్యాకమిషన్ ఏర్పాటుచేస్తామన్నారు. బేషజాలు లేని ప్రజాప్రభుత్వం తమదని, ఎవరైనా స్టడీచేసి సలహాలు చెబితే స్వీరిస్తామన్నారు.అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. 10/10 వచ్చిన విద్యార్థులకు ఫ్రీఅడ్మిషన్ అనే సూచనను స్టడీ చేయమని అధికారులకు ఆయన సూచించారు.టెన్త్ కాకుండా ఇంటర్ లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు అండగా ప్రజాపాలన ప్రజాప్రభుత్వం ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. జయప్రకాశ్‌నారాయణ(లోక్‌సత్తా)మాట్లాడుతూ మార్కులపై శ్రద్ధ కాకుండా నైపుణ్యం పెంచుకునేలా విద్యావ్యవస్థ ఉండాలని సూచించారు.,దేవసేన (కమిషినర్ స్కూల్ ఎడ్యుకేషన్),విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి బుర్రావెంకటేశం,ఎమ్మెల్సీ రఘోత్తమరెడ్డి వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు రవీంద్ర పాల్గొన్నారు. మొదటి సెషన్‌లో లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ హాజరయ్యారు.

## సోనాలికా ట్రాక్టర్ అమ్మకాలు గణనీయమైన వృద్ధి

**-మే24లో దేశీయ పరిశ్రమను అధిగమించి 5.2% వృద్ధిని నమోదు చేసింది**



హైదరాబాద్,మేజర్ న్యూస్ :భారతదేశపు నంబర్.1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా తన హెవీ డ్యూటీ ట్రాక్టర్‌ల పట్ల రైతుల ప్రేమ మరియు నమ్మకాన్ని ఎల్లవేళలా ఆదరిస్తుంది మరియు మే'24 నెలలో కొత్త వృద్ధి కథనాన్ని స్క్రిప్ట్ చేయడానికి ఉత్సాహంగా ఉంది. కంపెనీ దేశీయ మార్కెట్‌లో 5.2% వృద్ధితో మొత్తం 13,338 ట్రాక్టర్ అమ్మకాలను నమోదు చేసింది, పరిశ్రమ వృద్ధిని అధిగమించింది. వ్యవసాయ రంగంలో రైతుల అభ్యున్నతి సోనాలికాకు అగ్ర కేంద్ర బిందువుగా మిగిలిపోయింది మరియు 20-120 %నూ%లో కంపెనీ యొక్క మొత్తం శ్రేణి హెవీ డ్యూటీ ట్రాక్టర్లు అన్ని అంశాలలో అత్యుత్తమ కస్టమర్ సంతృప్తిని అందించడానికి రూపొందించబడ్డాయి.

రైతులు సరైన ధరలకు సోనాలికా హెవీ డ్యూటీ ట్రాక్టర్‌లను స్వీకరించేలా మరియు వ్యవసాయ యాంత్రీకరణను సాధించేలా కంపెనీ తన తాజా 'జూన్ జాక్‌పాట్' ఆఫర్‌ను కూడా ప్రారంభించింది.

కొత్త పనితీరుపై తన ఆలోచనలను పంచుకుంటూ, ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ %వీతీ% రామన్ మిట్టల్, "మే'24లో మొత్తం 13,338 ట్రాక్టర్ల అమ్మకాలను నమోదు చేయడం పట్ల మేము సంతోషిస్తున్నామన్నారు. దేశీయ పరిశ్రమ పనితీరును అధిగమించడం కొనసాగించామన్నారు. భారతదేశంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో ట్రాక్టర్ కొనుగోలులో కొంత ఉత్సాహాన్ని తీసుకువచ్చింది మరియు వ్యవసాయ యాంత్రీకరణ వైపు అనివార్యమైన మార్పు క్రమంగా రూపుదిద్దుకుంటున్నందుకు మేము సంతోషిస్తున్నామన్నారు. వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ ఉత్పత్తిలో రుతుపవనాలు కీలక పాత్ర పోషిస్తాయి మరియు కొత్త యుగం వ్యవసాయ సాంకేతికతలను స్వీకరించడం మాత్రమే భారతీయ వ్యవసాయ ప్రకృతి దృశ్యంలో ప్రాథమిక మార్పును తీసుకురాగలదన్నారు. ఈ పరిణామానికి నాయకత్వం వహించడంలో అగ్రగామిగా ఉన్నందుకు మేము సంతోషిస్తున్నాము మరియు జూన్'24లో ఇప్పటికే రైతు స్నేహపూర్వక పథకాన్ని ప్రారంభించాము మరియు కొత్త అధునాతన హెవీ డ్యూటీ ట్రాక్టర్లను విడుదల చేయడం కొనసాగిస్తామని చెప్పారు

## స్టోరీ స్క్రీన్‌ప్లే వర్క్‌షాప్...



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : 2రోజుల సినిమా స్టోరీ స్క్రీన్‌ప్లే వర్క్‌షాప్ రవీంద్రభారతిలో ప్రారంభమైంది.కమల్‌సుచరణ్, అనుప్రసాద్,త్రినాథ్ చివుకుల,హరిక్రిష్ణబండారిలు ఈ వర్క్‌షాప్‌ను సమన్వయం చేసారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా.మామిడి హరిక్రిష్ణ ముఖ్యఅతిథిగా హాజరై యువప్రతిభావంతులు చేస్తున్న కృషిని అభినందించారు.

## కనీస అవసరాల పట్ల అవగాహన ఎంతో ముఖ్యం

మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 10): కనీస అవసరాల పట్ల అవగాహన ఎంతో ముఖ్యం అని సీతారాం దూళిపాళ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు ఎడ్యుకేట్, ఆర్గనైజ్, యాజిటెట్ అనే పదాలను స్పూర్తి దాయకంగా తీసుకొని సమ సామాజిక రాజకీయాల దృష్ట్యా ప్రజలలో కనీస అవసరాల పట్ల అవగాహన కల్పించడానికి ది సిటిజన్స్ కౌన్సిల్ అనే సంస్థను నెలకొల్పామని ది సిటిజన్ కౌన్సిల్ అద్యక్షుడు సీతారాం దూళిపాళ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి విద్య మరియు ఆరోగ్యం అందుబాటులో ఉండే విధంగా కృషి చేయడం, మెరుగైన కనీస అవసరాలు అయినటువంటి త్రాగునీరు, విద్యుత్, రోడ్లు, మురుగునీటి వ్యవస్థ సక్రమంగా ఉండే విధంగా కృషి చేయడం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోరకు అందరిలో అవగాహన కల్పించి, కుల మతాలకు అతీతంగా పనిచేయడమే మా ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఈ సంస్థలో సభ్యులుగా చేరాలనుకున్నవారు స్థానికంగా ఇళ్లు లేదా జాగా, ప్లాట్ ఓనర్ అయి ఉండాలని అన్నారు.

## కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలిపిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ లోకసభ ఎంపీ గంగాపురం కిషన్ రెడ్డి, కరీంనగర్ లోకసభ ఎంపీ బండి సంజయ్ గెలిచి కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఢిల్లీలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంఅందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కెపిహెచ్‌బిలో ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలు కేపిహెచ్బి డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రమ్య గ్రౌండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, శివసత్యనారాయణ, నారాయణరావు, కొడాలి రవికుమార్, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపికృష్ణ, జాస్తి రమాదేవి, సంజన, పవన్ మార్ని, మదన్మోహన్, చెరుకూరి రవి, కంచర్ల శ్రీను, కేవి ఆర్ చౌదరి, మొర్ల రామకృష్ణ, రజనీకాంత్, దొరబాబు, రవి మల్లంపాటి గోపి తదితరులు పాల్గొన్నారు.



జుబ్లీహిల్స్ బీజేపీ యువ నాయకులు జి. వంశీ కృష్ణ గౌడ్ సోమవారం ఢిల్లీ లో కేంద్రమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన కిషన్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షులు తెలియజేశారు. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

## కేంద్ర మంత్రులను సన్మానించిన జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి









సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఢిల్లీ కేంద్ర ప్రభుత్వంలో మంత్రి పదవులు లభించిన శ్రీ గంగాపురం కిషన్ రెడ్డిని, శ్రీ బండి సంజయ్ కుమార్‌ను, కింజరాపు రామ్మోహన్, ఎంపీలు గెలిచిన ఈటల రాజేందర్‌ను, విశ్వేషర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానం చేసిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి.

## హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని మంగల్ పేట్ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రముఖ పత్రిక విలేకర్ పుండరీకం ఏర్పాటు చేసిన అన్నపూర్ణ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాషీద్ మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షట్కార్ కోఆప్షన్ సభ్యులు లాయక్ పట్టణ అధ్యక్షులు నగేష్ సెట్ నాయకులు అరుణ్ రాజ్ సాయిలు విజయ్ తదితరులు పాల్గొన్నారు

## అన్నపూర్ణ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని మంగల్ పేట్ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రముఖ పత్రిక విలేకర్ పుండరీకం ఏర్పాటు చేసిన అన్నపూర్ణ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని పుండరీకం కు శుభాకాంక్షలు తెలియజేసిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ జీవుల నాయక్ మాజీ ఎంపిటిసి ముంతాజ్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.రాజు సంగ్రామ్ నరేష్ అనీభాదాస్ పాండు తదితరులు పాల్గొన్నారు



## మాదిగ జనసభ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని ఎమ్మెల్యే డాక్టర్. పట్లోళ్ల సంజీవ రెడ్డి స్వగృహములో సోమవారం ఎమ్మెల్యే డా.పి సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆదివారం నాడు మాదిగ జన సభ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డా.పిడమర్తి రవి తలపెట్టిన మాదిగలకు12% రిజర్వేషన్స్ కొరకై మాదిగల జన సభ ఈనెల15 శనివారం నాడు సాయంత్రం నారాయణఖేడ్ పట్టణములోని మున్సిపల్ కోర్ట్ వెనుకల గల యస్సీ కాలనీలో నిర్వహించడము జరిగితుంది కావున మాదిగల తమ అస్తిత్వం కోసం జరిపే ఈ పోరాటంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మాదిగ యువకులు మేధావులు రాజకీయ నాయకులూ అధిక సంఖ్యలో తరలివచ్చి మాదిగల జన సభను విజయవంతం చేయగలరని మాదిగ జేఏసీ నియోజక వర్గం ఇంచార్జ్ పగిడిపల్లి రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్ సెట్ కౌన్సిలర్ లు బి.నర్సిములు సద్దాం మాదిగ నాయకులూ మనోహర్ కిరణ్ కుమార్ సుకుమార్ రాములు మోసెస్ తదితరులు పాల్గొన్నారు

## విశ్రాంతి లేకుండా నిరంతరంగా బాల కార్మికులను బడిలో చేర్పించాలి

### -ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : విశ్రాంత మండల విద్యాధికారి దండు అంజయ్య ఈరోజు సోమవారం నాడు మర్యాదపూర్వకంగా హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్లు పేదల గురువు అంజయ్య బాల కార్మికుల విజయగాథల పుస్తకాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారికి అందించారు. ఈ నెల 15న తన పదవి విరమణ సమావేశానికి హాజరుకావాలని కోరారు. పదవికి మాత్రమే విశ్రాంతి ఉందని, నిరంతరంగా విశ్రాంతి లేకుండా బాల కార్మికులను బడిలో చేర్పించడానికి కృషి చేయాలని పేద విద్యార్థులకు సహాయం చేయాలని అంజయ్యను చింతా ప్రభాకర్ కోరారు. 2016 నుండి సదాశివపేట మండలంలో ఉత్తమ బోధనకు బాల కార్మికులు బడిలో చేర్పించుటకు అందులో పేద బాలికలను కస్తూరిబా బాలిక పాఠశాలలో చేర్పించినందుకు డి. అంజయ్యను చింతా ప్రభాకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా బొల్లారం మున్సిపల్ బిజెపి టౌన్ అధ్యక్షులు పేదల పెన్నిధి, సంఘ సేవకులు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు, అభిమానులు



జిన్నారం మేజర్ న్యూస్:అనునిత్యం పేదల పక్షాన నిలిచి సేవా కార్యక్రమాలను చేయడమే జీవిత లక్ష్యంగా పెట్టుకున్న సంఘ సేవకులు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొంతమంది పేద కుటుంబాలకు తన సొంత నిధులతో అవసరమైన వస్తువులను అందజేశారు.సేవా భావం ఎంతో ఉన్నతమైందని పేద ప్రజలకు ఎల్లప్పుడూ కష్టసుఖాల్లో అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టేందుకే కేజేఆర్ ఫౌండేషన్ స్థాపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులతో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కుటుంబ సభ్యులతో అభిమానుల మధ్య కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కేజేఆర్ కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మోహిత్, తిరుపతి, కాసిం, గోపాల్, అనంతయ్య, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.